నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
నేటిధాత్రి®
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 10-09-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 137 రూ॥ 6.00

ప్రకృతి రక్షకుడు రేవంతుడు!

ఎక్స్‌క్లూసివ్ exclusive

విధ్వంసమైన ప్రకృతి కాపాడుతున్నాడు

ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- చెరపట్టిన చెరువులను విడిపిస్తున్నాడు.
- చెరువుల హద్దులు చెరిపిన వారి భరతం పడుతున్నాడు.
- చెదిరిన చెరువులకు పూర్వ వైభవాన్ని తేనున్నాడు.
- అందమైన హైదరాబాదుకు ప్రకృతి శోభను అద్దనున్నాడు.
- కబ్జా కోరుల గుండెల్లో బుల్డోజర్లు పరిగెత్తిస్తున్నాడు.
- చెరువుల జోలికి రావాలంటే వణుకు పుట్టేలా చేస్తున్నాడు.
- అక్రమార్కులను పారద్రోలే యజ్ఞం చేస్తున్నాడు.
- ప్రకృతి సంపదకు జీవం పోయనున్నాడు.
- నగర వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించనున్నాడు.
- మంచినీటి కొరత తీర్చే భగీరథ ప్రయత్నం మొదలు పెడుతున్నాడు.
- చెరువుల నగరంగా హైదరాబాదుకు కొత్త శోభను అద్దనున్నాడు.
- పట్టణ జీవితం పరవశాన్ని, ప్రశాంతతను నింపనున్నాడు.

ప్రకృతి ప్రేమికులకు నగరాన్ని కలల స్వప్నం చేయనున్నాడు.

హైదరాబాద్,నేటిధాత్రి:
విశ్వామిత్రుడు యజ్ఞం చేస్తుంటే అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. వాటిని శ్రీరాముడు, లక్ష్మణుడు ఎదిరించి యజ్ఞం పూర్తి చేయించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విధ్వంసమైన ప్రకృతిని పరిరక్షించే యజ్ఞంచేస్తున్నారు. భవిష్యతులో హైదరాబాద్ నగరం, చెన్నై, బెంగుళూర్ నగరాలుగా ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సముద్రం పక్కన చెన్నై నగరం గుక్కెడు మంచినీటి కోసం తహతహలాడే పరిస్థితి తెచ్చుకున్నది. చినుకుపడితే చెన్నై మునిగిపోతుంది. ఎండా కాలం వస్తే చుక్క మంచినీరు దొరక్క అల్లాడిపోతోంది. ఆ కష్టం ఇప్పుడు వచ్చింది కాదు. అందుకే ఉమ్మడి రాష్ట్రంలో ఎనభైవదశకంలోనే ఎన్టీఆర్ తెలుగు గంగ కాలువను తవ్వించి, తెలంగాణ నుంచి చెన్నైకి మంచినీటిని తరలించి ఆదుకున్నారు. అయినా ఆ చెన్నై విస్తరణ ఆగలేదు. కాంక్రీట్ జంగిల్‌కు అడ్డుకట్టపడలేదు. దాంతో వానొచ్చినా చిగురుటాకులా వణికిపోతోంది. ఎండలు కాస్తే గుక్కెడు నీళ్ల కోసం అల్లాడుతోంది. ఒకప్పుడు సిలికాన్ వ్యాలీ అని పేరున్న బెంగుళూరు పరిస్థితి చెన్నైకన్నా అద్వాహ్నంగా తయారైంది. ఎండా కాలంలో చల్లని మలయమారుతంలాగా వుండే బెంగుళూరు ఇప్పుడు వేసవి కాలంలో ఉక్కపోతతో అల్లాడుతోంది. మంచినీరు దొరక్క తహతహలాడుతోంది. బెంగుళూరులో కూడా అనేక చెరువులు వుండేది. వాటన్నింటినీ మింగేశారు. చెరువుల్లో ఇండ్లు కట్టేశారు. బెంగుళూరును విస్తరించారు. ఇప్పుడు ఇబ్బందులు పుడుతున్నారు. అటు ట్రాఫిక్ సమస్యలు. ఇటు మంచినీటి ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం మన హైదరాబాద్‌లో ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమౌతున్నాయి. చినుకు పడితే నగరం చెరువులౌతున్నాయి. కాలనీలు మునిగిపోతున్నాయి. దీనంతటికీ ప్రకృత్తి విద్వంసమే కారణం. చెరువుల మాయంతో ఇబ్బందుల మయం. దీనికి ఎక్కడో అక్కడ ఫుల్ స్టాప్ పెట్టాలి. కాని గత పాలకులు ఈ సమస్యలు పట్టించుకోలేదు. ప్రకృతి విద్వంసాన్ని ఆపలేదు. చెరువులను చెర పట్టేవారిని ప్రోత్సహించింది. నగర విస్తరణ పేరుతో హైదరాబాద్‌ను ఆగం చేసింది.

ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగర పరిరక్షణకు నడుం బిగించారు. హైడ్రాను తెచ్చారు.

హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో మాయమైన చెరువులకు పూర్వ వైభవం తెచ్చేందకు కృషి జరుగుతోంది. చెరపట్టిన చెరువులను విడిపిస్తున్నాడు. చెరువుల హద్దులు చెరిపిన వారి భరతం పట్టండని హైడ్రాకు సర్వ హక్కులు కల్పించాడు. అడ్డొచ్చేవారు ఎంతటి వారైనా సరే లెక్క చేయొద్దని ఆదేశాలు జారీ చేశారు. చెరువుల హద్దులు చెరిపిన వారి, అందుకు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తున్నారు. అందులో భాగంగా ఇప్పటికే ఓ ఐదుగురు అధికారులపై కేసులు నమోదు చేశారు. కబ్జా కోరుల గుండెల్లో బుల్డోజర్లు పరిగెత్తిస్తున్నారు. భవిష్యత్తులో ఎవరూ చెరువుపై కన్నెత్తి చూడకుండా చేస్తున్నారు. ఇప్పటికే హద్దులు చెరిగిన చెరువులను బాగు చేసేందుకు కసరత్తుచేస్తున్నారు. ప్రకృతి సంపదకు జీవం పోస్తున్నారు. నగర వాసులకు ఆహ్లాదకమైన వాతావరణం, మంచినీరు అందేలా నగర రూపు రేఖలు మార్చేందుకు అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్ అంటే అందమైన చెరువుల నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. పట్టన జీవితంలో కూడా ప్రశాంతతను నింపనున్నారు. ప్రకృతి ప్రేమికులకు హైదరాబాద్ నగరాన్ని కలల ప్రపంచంగా మార్చనున్నారు. మనం గొప్పగాచెప్పుకునే థేమ్స్ నది ఒడ్డున వున్న లండన్‌లను తలదన్నేలా హైదరాబాద్‌ను మార్చనున్నారు. అందుకే ఎవరూ ఊహించని హైడ్రాను తెచ్చారు. హైడ్రా అనగానే తెలంగాణ రాష్ట్రంలో ఆక్రమణదారులు, దురాక్రమణదారులు, అక్రమంగా ప్రభుత్వం భూములు కొల్లగొట్టిన వారి అదిరిపడుతున్నారు. ఆ పేరు వినపడితే ఉలిక్కి పడుతున్నారు. ఇంత కాలం గత పాలకుల సమయంలో అదికారులను గుప్పిట్లో పెట్టుకొని, చెట్టు,పుట్ట, చెరువు, చేమ, గుడి, బడి అన్నట్లు ఏది వదలకుండా భూములను చెరపట్టారు. కజ్జాల పేరుతో దర్జా వెలగబెట్టారు. చెరువు కనిపిస్తే చాలు మాయం చేశారు. రాత్రికి రాత్రే అక్కడ కాంపౌండ్ వాల్ కట్టేవారు. మరునాటికి చెరువులనే మాయం చేసేవారు. వెంచర్లు చేసేవారు. ప్లాట్లు విక్రయించేవారు. కొన్ని నిర్మాణ సంస్థలు మాత్రమే లేక్‌వ్యూ పేరుతో అందమైన బ్రోచర్లు అచ్చేచి, అచ్చం పల్లె వాతారణంలో ఇల్లు అని ప్రకటనలు గుప్పించి, కోట్ల రూపాయలకు విక్రయించారు. చేతులు దులుపుకున్నారు.

ఇలా హైదరాబాద్ పరిధిలోనే కాదు, తెలంగాణ వ్యాప్తంగా కొన్ని వేల చెరువులు మాయం చేశారు.

రియల్ వ్యాపారం సాగించారు. భూదందా మొదలు పెట్టారు. దేశ దేశాలలో భూ వ్యాపారం చేసేంతగా ఎదిగారు. తెలంగాణలో రియల్ వ్యాపారం చేసి అమెరికాలో స్థిరపడిన వారు ఎంతో మంది వున్నారు. వాళ్లంగా బాగానే వున్నారు. కాని వాటిని కొన్నవాళ్లు ఇప్పుడు నిరాశ్రయులౌతున్నారు. రాత్రికి రాత్రి తమ కలలు కూలిపోతుంటే నిరాశ్రయులౌతున్నారు. అయితే ఆస్తులు కలిసి రాగానే హైదరాబాద్‌లో స్థలం కొనుగోలు, ఇల్లు కొనుగోలు సోషల్ స్టేటస్ అయ్యింది. దాంతో ఒకరిని చూసి ఒకరు ఎక్కడ దొరికితే అక్కడ కొనుగోలు చేశారు. రియల్ వ్యాపారుల చేతిలో మోస పోయారు. అసలు మనకు విక్రయిస్తున్న భూములు ఏ రకమన్నది ఎవరూ పట్టించుకోలేదు. ప్రభుత్వ పర్మిషన్లు వున్నాయా? లేదా? అనుకున్నారే గాని, అమ్మకానికి చెందని భూములను విక్రయిస్తున్నారని గుర్తించలేదు. చెరువుల్లో నిర్మాణాలెలా కడుతున్నారన్న ఆలోచనలు అసలే చేయలేదు. హైదరాబాద్‌లో ఇల్లుంటే చాలు. అది కొండైనా, బండైనా,చెరువైనా, కుంటైనా అనుకున్నారు. ఇప్పుడు అనుభవిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆక్రమించుకొని, నగరాన్ని కాంక్రిట్ జంగిల్ చేసి, ప్రకృతిని విధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకునే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసి నిర్మాణాలు కూల్చివేస్తోంది. చెరపట్టిన చెరువులకు పూర్వ వైభవం తీసుకురావాలనుకుంటోంది. చెరువుల్లో వెలసిన అక్రమ కట్టడాలను నిర్ధాక్షిణ్యంగా కూల్చివేస్తే తప్ప ప్రకృతిని కాపాడుకోలేం. అందుకు అనేక అడ్డంకులు ఎదురౌతాయి. ఇవన్నీ గమనించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి ఒత్తిళ్లు లేని స్వయం ప్రతిపత్తిసంస్థ హైడ్రాను ఏర్పాటు చేశారు. ఫుల్ పవర్స్ ఇచ్చారు. హైడ్రాపై ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనుకడుడు లేదని ప్రకటించారు. ఆక్రమణదారులు ఎలాంటి వారైనా, అక్రమ నిర్మాణాలు చేసుకున్నవారు బంధువులైనా సరే కూల్చుడే..నగరాన్ని కాపాడుడే అని తేల్చి చెప్పేశారు. అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం సహించకూడదు. చెరువుల ఆక్రమణ దారులను ఉపేక్షించకూడదు. అయితే రియల్ వ్యాపారం పేరుతో చెరువును ఆక్రమించి, సామాన్యులను నమ్మించి, అదికారుల సహకారంతో పర్మిషన్లు ఇప్పించి, అమ్ముకొని సొమ్ము చేసుకున్న వారు బాగానే వున్నారు. సామాన్యులు సమిధలౌతున్నారు. ప్రకృతి మనల్ని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది. ఇది అనేక సార్లు రుజువైంది.

అడవులు నరికేసిన సమయంలో వర్షాలు లేక ప్రజలు అల్లాడారు.

పాలకులు కొంత తేరుకున్నాక వరణుడు కరుణిస్తున్నాడు. అలాగే ప్రకృతి విధ్వంసం ఇప్పటికైనా ఆపడం ఎంతో మేలు. అంతే కాకుండా విధ్వంసమైన ప్రకృతికి జీవం పోస్తే మరింత మేలు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ వచ్చిన తర్వాత ఈ పదేళ్లలో పాలకుల పుణ్యమా? అని హైదరాబాద్ పరిధిలోనే కాదు, తెలంగాణ వ్యాప్తంగా అనేక చెరువులు అన్యాక్రాంతమయ్యాయి. ఒక్క హైదరాబాద్ పరిసరాల్లోనే సుమారు 3800లకు పైగా చెరువులు వుండేవని చరిత్ర చెబుతోంది. అది కాలక్రమేణా కనుమరుగౌతూ 2700 చెరువులు, కుంటలకు చేరాయి. సరిగ్గా ఈ మూడు నాలుగు దశాబ్దాలలో 1000కిపైగా చెరువులు మాయమయ్యాయి. అక్కడ భవనాలు వెలిశాయి. అది ఇలాగే కొనసాగుతూ పోతే భవిష్యత్తులో చెరువు ఎలా వుంటుంది అన్నది ఫోటోలు చూసుకోవాల్సిందే. భూర్భజలాలు లేక ప్రజలు అల్లాడాల్సిందే. చినుకు పడితే నగరమంతా నరకం చూడాల్సిందే. చిన్న వానకే నగరం చిరుగుటాకులా వనకాల్సిందే. ఇప్పుడు విజయవాడలో చూస్తున్న పరిస్థితులు ప్రత్యక్ష్యంగా ఎదుర్కొవాల్సిందే. అందుకే భవిష్యత్తు తరాలే కాదు, ఇప్పటి తరం కూడ ఎండా కాలం వచ్చిందంటే గుక్కెడు మంచినీటి కోసం కటకటలాడుతున్నాము. ఎండాకాలంలో చుక్క నీటి కోసం తహతహలాడుతున్నాము. పాలతో సమానంగా మంచినీటిని కొనుక్కుంటున్నాం. దీనంతటికీ కారణం ప్రకృతి విధ్వంసమే.



నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

మంగళవారం 10-09-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 137 రూ॥ 6.00

తెలంగాణకు భారీ వర్షసూచన

హెచ్చరించిన వాతావరణ శాఖ

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణలో రాగల మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం

8 లో

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య తీసుకోండి

- నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోకుంటే సుమోటో కేసు
- స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణలో రాగల మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం

8 లో



ఎపిసోడ్ 1

మిల్లులో మెక్కుడు.. గోదాంలో బుక్కుడు..

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

గోదాం.. గోల్‌మాల్!

కమిషనర్ గారు ఓ కన్నేయ్యండి.

- రాష్ట్రంలో రైస్ మిల్లర్ల నయా దందా!
- బియ్యం దందాలో "రెడ్డి"గారి కొత్తపంథా!
- ఎంక్వైరీ ఆఫీసర్ల కళ్లు కప్పారా?
- అధికారుల సహకారంతో అక్రమ దందా నడిపిస్తున్నారా!

ఆ గోడౌన్ లో ఉన్నవి "రెడ్డి" గారి వడ్లయితే మరి మీ వడ్లు ఎక్కడ..?

గోడౌన్ కూడా "రెడ్డి" గారి దేనా..? తనవి కాని బస్తాలు తన ఖాతాలో!

మీ "నేటిధాత్రి" లో ఎక్స్‌క్లూజివ్...

8 లో

హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ హర్షం

- తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం
- పార్టీ మారిన వారు మాజీలు కాక తప్పదు
- ప్రభుత్వానికి చెంపపెట్టు అన్న కేటీఆర్



పార్టీ మారిన వారికి చెంపపెట్టు

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వ్యాఖ్య

8 లో

సూర్యాపేట,నేటిధాత్రి:
బీఆర్ఎస్ బి ఫామ్ పై గెలిచి, పార్టీ మారిన

తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు

ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్న కాంగ్రెస్

8 లో

- విద్యార్థులు ఇతర రాష్ట్రాల్లోకి వెళ్లకుండా వెసలుబాటు
- ఇన్‌స్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- నాంపల్లిలో ఐఐహెచ్‌టీని వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్

తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు

10 రోజుల్లోనే ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లిలో ఐఐహెచ్‌టీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు.

విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్సిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టై ఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల

8 లో

8 లో

విశ్వాసం పోతోంది

'హైడ్రా' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోంది : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

జీతాల్లేక పారిశుద్ధ్య కార్మికులు విలవిల

పోరాడి సాధించుకుందామని హరీశ్‌రావు పిలుపు

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలోని ఆయా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గత ఏడు నెలల నుంచి జీతాల్లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కుటుంబాన్ని ఎలా పోషించాలో అర్థం కాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు పారిశుద్ధ్య కార్మికులు.

తాజాగా నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం అల్లిపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఓ కార్మికుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. గత ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో.. ఆ పారిశుద్ధ్య కార్మికుడు తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. చేసేదేమీ లేక చివరకు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటం విషాదకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతీ నెల మొదటి తేదీన జీతాలు చెల్లిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటే సరిపోదు. అమలు చేసి చూపాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య ఉద్యోగుల జీతాల సమస్యను వెంటనే పరిష్కరించి, పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలి. దయచేసి ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. పోరాడి, కొట్లాడి హక్కులు సాధించుకుందాం అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

వర్షాలతో పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందిస్తా : మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్,నేటిధాత్రి:
రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. వర్షాలతో పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ జిల్లా కాటారం మండలం గంగారంలో ఆయన మీడియతో మాట్లాడారు. ప్రతిపక్షాలు

రుణమాఫీ పై చేస్తున్న అసత్య ఆరోపణలు నమ్మవద్దన్నారు. సాంకేతిక సమస్యలు, బ్యాంకుల ద్వారా

8 లో

రేవంత్‌ను సచివాలయంలో ఉంచి తాళమేసే రోజులొస్తాయి

సీఎంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్

హైదరాబాద్ ,నేటిధాత్రి:
సీఎం రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే టీచర్లకు సరిగా జీతాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్.. గురుకులాల అద్దె భవనాలకు బిల్లులు చెల్లించకపోవడంతో.. గేట్లకు తాళాలు వేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకు

8 లో

నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

బాల హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో గణేష్ వేడుకలు

వనపర్తి నేటిధాత్రి:

వనపర్తి పట్టణంలో హనుమాన్ టెకెడి బాల హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు . గణేశ్ వేడుకల కు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పలస రమేష్ గౌడ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ హనుమాన్ భక్త బృందం సహకరించిన భక్తులకు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు

కళాకారుల సమస్యలు పరిష్కరించేందుకు ఉద్యమిస్తాం

భద్రకాళి బండ్ పై అమర కళాకారుల విగ్రహాలు ప్రతిష్టించాలి

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో “ఓరుగల్లు కళా శిఖరాలు” నూతన సంఘం ఆవిర్భావం.
- అధ్యక్షులు జూపాక శివ, ప్రధాన కార్యదర్శి వాంకుడోతు రమేష్.

ప్రతిపాదనలు..

1) భద్రకాళి బండ్ పై అమర కళాకారుల విగ్రహాలు ప్రతిష్టించాలి.
2) నిరుద్యో కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.
3) కళాకారులకు 250 గజాల ఇంటి స్థలం అందించాలి.
4) వృద్ధ కళాకారుల అందర్నీ గుర్తించి పెన్షన్లు అందించాలి.
5) కళాకారులందరికీ ఆరోగ్య భీమా వర్తింపజేయాలి.

వరంగల్, నేటిధాత్రి:

కళలకు పుట్టినిల్లు, అనేక ఉద్యమాల సాంస్కృతిక పోరాట చరిత్ర కలిగిన ఓరుగల్లు జిల్లా అమర కళాకారులు శంకర్ సారంగపాణిల వారసత్వాన్ని కొనసాగింపుగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కళాకారులు ఎవరికి వారు యేమునా తీరే అన్న చందంగా ఉండి, ఎవరికి కష్టం వచ్చినా నష్టం వచ్చినా ఐక్యత లేక మాట్లాడే దిక్కు లేక చాలామంది కళాకారులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో.. సకల కళలను కాపాడుతూ సీనియర్ కళాకారులను గౌరవిస్తూ నూతన యువ కవి గాయకులను ప్రోత్సహిస్తూ వారి సమస్యలు పరిష్కరించుకునేందుకు వరంగల్ ఉమ్మడి జిల్లా తరపున ఐక్యంగా ఉండడం కోసం ఈ యొక్క ఓరుగల్లు కళాశిఖరాలు అనే సంఘాన్ని నూతనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అన్ని రకాల కళారూపాలు కలిగిన కళాకారులను కలుపుకుంటూ నూతన కార్యక్రమాలు చేస్తూ ఈ సంఘం ముందుకెళ్తుందని “ఓరుగల్లు కళా శిఖరాలు” అధ్యక్షులు జూపాక శివ అన్నారు. 60 మంది ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న “ఓరుగల్లు కళా శిఖరాలు” నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శి లతో కలిపి పూర్తి కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఆయన తలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ధారా దేవేందర్, డా” వెన్నెల శ్రీనాథ్, వాజిద్ హుస్సేన్ జాఫర్, పులుకుర్తి రాజేందర్, తాళ్ల సునీల్, గోల్కొండ బుచ్చన్న, కొండ సారంగపాణి, దేవునూరి వేణు, ఇనుగుర్తి మధు, తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు

జైపూర్, నేటిధాత్రి:

జైపూర్ తహసీల్దార్ కార్యాలయం నందు సోమవారం రోజున మహాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ వనజ రెడ్డి ప్రజాకవి కాళోజీ నారాయణ రావు గారి చిత్రపటానికి కుంకుమ తిలకాన్ని అలంకరించి,పూలమాల వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళు లర్పించారు. అనంతరం తహసీల్దార్ వనజ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా తొలి పొద్దు ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని,హక్కులు అడిగిన ప్రజల మనిషినీ, అద్భుతమైన రచనలతో ప్రజల్ని ఉత్తేజపరుస్తూ, ఆలోచనని రేకెత్తిస్తూ, జనాలలో అభ్యుదయ భావాన్ని నింపి ఉద్యమం నడిపిన ప్రజవాదియని, తన జీవితమంతా తెలంగాణ అభివృద్ధి కోసమే ధారబోసిన ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ తిరుపతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత మరియు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాళోజికి చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, నేటిధాత్రి:

కాళోజి సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేశాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకుని సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళోజి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. కాళోజి సామాన్య నిరాడంబర జీవితం గడిపారని అన్నారు. గుర్తింపు కావాలని ఏనాడు ఆయన కోరుకోలేదని, జీవితకాలం ఆత్మగౌరవంతో బతికారని, అన్యాయాన్ని ఎదిరించి నిజాం వ్యతిరేక పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. స్వతంత్ర భారత పోరులోనూ, తెలంగాణ ఉద్యమంలోనూ ఎంతో చురుకుగా పాల్గొని జైలుకు వెళ్లారని అన్నారు. ఎమర్జెన్సీని ప్రశ్నిస్తూ కవితలు రాసిన ఏకైక వ్యక్తి కాళోజినేనని తెలిపారు. తెలంగాణ భాష, యాస వేళాకోళానికి గురైతే బాధపడి, ప్రత్యేక తెలంగాణను సమర్ధించి పోరాటం చేశారన్నారు. కాళోజి గొప్ప మానవతావాది, వైతాళికుడని, స్వచ్ఛమైన మనిషి అని కొనియాడారు. నిత్య సత్యవాక్యాలు ఆయన కవిత్వంలో ఎన్నో ఉన్నాయని, సాగిపోవుటే బ్రతుకు, ఆగిపోవుటే చావు అని, ఉదయం కానే కాదనుకోవడం నిరాశ, ఉదయించి అట్లాగే ఉండాలనుకోవడం దురాశని హెచ్చు తగ్గులున్న చోట చచ్చిపోవు సమభావం, సమభావం లేని చోట సామ్యవాదం అవుత ఇలాంటి మాటలు ఎన్నో అధికార దాహాన్ని, రాజ్యకాంక్ష వంటి ప్రజల గొడవలన్నీ నా గొడవలని అన్యాయాన్ని ఎదిరిస్తూ ప్రతి ఒక్కరి గుండెల్లో స్వేచ్ఛ పతాకాన్ని ఎగరేయాలని పరితపించిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని తెలిపారు. కాళోజి కవిత్వం సమాజంలో జరిగిన, జరుగుతున్న సంఘటనలకు, ఎప్పటికప్పుడు స్పందించి చేసిన అభిప్రాయ ప్రకటనలేనని, నేను కవిని కావాలని కవిత్వం రాయలేదు, ఆనందమో, విషాదమో కలిగినప్పుడు నాకు తోచిన మాటలు రాశానని, అది విన్నవాళ్లకు నచ్చిందని, అందులో కవిత్వం ఉన్నదని నేను అనలేదని, ఉన్నదని మీరంటే సంతోషమే అనేవారని అన్నారు. మనిషిని కేంద్రంగా చేసుకొని, బతుకులు ఆధారం చేసుకుని రాసిందే ఆయన కవిత్వమని, తన మరణానంతరం పార్థివదేహాన్ని వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థుల ఉపయోగం కోసమే దానం చేసిన గొప్ప వ్యక్తి కాళోజి నారాయణ రావు అని కొనియాడారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షునికి అభినందనలు తెలిపిన ఎర్రబెల్లి

మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపా లపల్లి జిల్లా నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, పెద్ద కోమటీపల్లి మాజీ సర్పంచ్ మంద సునీల్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా. పుష్పగుచ్చం అందించి. అభినందనలు తెలిపారు. ఈ సందర్భ ంగా ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, మాట్లాడుతూ. ఎంతో క్రమశిక్షణతో. పార్టీ పట్ల విధేయతను చూపుతూ. పార్టీ ఎదుగుదల కోసం కష్టపడిన బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ సేవలను గుర్తించి అధిష్టానం ఆయనను టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం ఆనందించాల్సిన విషయమని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసి తన సారాథ్యంలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ భలోపేతానికి టిపిసిసి అధ్యక్షునిగా బొమ్మగాని మహేష్ కుమార్ సేవలు ఎంతో అవసరమని ఆయన అన్నారు.

యూనియన్ రేట్లు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటాం

రామడుగు, నేటిధాత్రి:

కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో మండల ఫోటో వీడియోగ్రఫీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా మండల ఫోటో వీడియోగ్రఫీ అధ్యక్షులు ఊపు రాజిరెడ్డి మాట్లాడుతూ రామడుగు మండలంలో గత కొద్ది సంవత్సరాల నుండి సంఘంలో ఉన్న సభ్యులు యూనియన్ రేట్లకు కట్టుబడి జీవనం కొనసాగిస్తున్నారని గత కొద్ది నెలల నుండి సంఘంలో లేని కొందరు యూనియన్ రేట్లు అతిక్రమించి మాపొట్ట కొడుతున్నారని అన్నారు. గతంలో కూడా అట్టి వారినీ హెచ్చరించామని అయినా కూడా తీరు మార్చుకోకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవిషయంపై జిల్లా ఫోటో వీడియోగ్రఫీ యూనియన్ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ సభ్యులు రమేష్, గంగరాజు, రవీందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు నా వంతు చేయుతనిస్తా

రామడుగు, నేటిధాత్రి:

ఆటో డ్రైవర్లకు తన వంతు చేయూతనిస్తానని రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్ అన్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీరామాంజనేయ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యవర్గాన్ని రామడుగు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బోమ్మరవేని తిరుపతి ముదిరాజ్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ గా ప్రయాణాన్ని మొదలుపెట్టి పది సంవత్సరాలు ఆటో డ్రైవర్ గా కొనసాగి ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికై అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యానని తెలిపారు. నారాజకీయ జీవితం కూడా ఆటో యూనియన్ నుండే మొదలైందని ఆటో యూనియన్ సమస్యల కోసం అహర్నిశలు పోరాడుతానని తెలిపారు. గత కొద్ది సంవత్సరాల నుండి యూనియన్ గౌరవ అధ్యక్షునిగా ఓబడా రాజకీయ నాయకున్ని ఎన్నుకున్నప్పటికీ ఇంతవరకు ఎలాంటి సహాయ సహకారం అందించలేదని, ప్రస్తుతం నన్ను గుర్తించి యూనియన్ గౌరవ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, రోడ్డు మైసమ్మ గుడి నిర్మాణం కోసం నూతన బ్రిడ్జి దగ్గర స్థలం తీసుకొని మరి సొంత ఖర్చుతో గుడి కట్టిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరమైన తన సహాయ సహకారం ఉంటాయని, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలలో పోటీ చేయడానికి తనకు అవకాశం కల్పించాలని ఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వడ్లూరి రాజేందర్, ఒగ్గు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఒగ్గేర రాజు, జట్టుపల్లి వీరయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు కర్ణ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చందా అనిల్, కోశాధికారి అనుపురం మల్లేశం, ముఖ్య సలహాదారులు ఉత్తంకుమార్, పెసర కనకరాజు, మామిడి కుమార్, ప్రధాన కార్యదర్శి చంటి వెంకటేష్, రైటర్ చంటి బాబు, సహాయ కార్యదర్శి మామిడి శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్ గౌడ్, వేముల రాజేశం, ఉత్తం మల్లేశం, రాగం కనకయ్య, మాదం అనిల్, బోలమల్ల రవి, మొగులూరు రాజు, బోయిని రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి

జైపూర్, నేటిధాత్రి:

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం గ్రామపంచాయతీని సోమవారం రోజున మండల ప్రత్యేక అధికారి, మంచిర్యాల జిల్లా ముఖ్య కార్యనిర్వాహణ అధికారి గణపతి సందర్శించారు.గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను, విపత్తు సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమలు ఈగలు ద్వారా ప్రజలు వ్యాధుల భారిన పడే అవకాశం ఉన్నందున ఫాగింగ్ చేయించాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలకు,గోడలకు, కట్టడాలకు ప్రజలు దూరంగా ఉండేలా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శి కి సూచించడం జరిగింది. గోదావరిఖని వద్ద గోదావరి నది ఉధృత్తిని పరిశీలించి, ప్రజలు ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా ఇంట్లోనే ఉండేలా చూడాలని, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటికి రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో గణపతి, డిఈ ఆర్ డబ్ల్యు ఎస్ విద్యాసాగర్,మండల పంచాయితీ అధికారి శ్రీపతి బాపు రావు,పంచాయితీ కార్యదర్శి ఏ.సుమన్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

మూడు రోజులు భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వీణవంక ,(కరీంనగర్ జిల్లా), నేటి ధాత్రి:

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో వీణవంక మండల కేంద్రంలోని గ్రామాలలో ప్రజలు మూడు రోజులపాటు కురుస్తున్న వర్షాలకు పాత మట్టి గోడలు అనుకోకుండా కూలిపోయే ప్రమాదం ఉంటది కాబట్టి పాత ఇంటిలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని హిమ్మత్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుంపుల గట్టయ్య అన్నారు. కావున మానేరు పరివాహక ప్రాంతాలలో ఉన్న రైతులు మానేరు వాగు లో విద్యుత్ తీగలు, మోటార్లు, స్టార్టర్లు, ఉన్నాయని ఎవరు వెళ్ళకూడదు కరీంనగర్ మానేరు లోయర్ గేట్లు ఎత్తి వేసినారు. కావున చెక్ డ్యాం పైనుంచి అధిక ప్రవాహంతో వాగు వస్తుంది పరిసర ప్రాంతాలలో నుంచి ఎవరు బయటకు వెళ్లకూడదని, విద్యుత్ స్తంభాల వద్ద ఉండకూడదు జాగ్రత్తగా ఉండాలని కోరారు.

ప్రజావాణి లో మార్పులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి

వనపర్తి నేటిధాత్రి:

తెలంగాణ ప్రభుత్వం ప్రజల అర్జీలను స్వీకరించేందుకు, ప్రతీ మంగళవారం మరియు శుక్రవారం మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్, బేగంపేట, హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటన లో విలేకరుల కు తెలిపారు 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్లో నిర్వహించబడే ముఖ్యమైన సమావేశాల కారణంగా, మంగళవారం నిర్వహిం చే ప్రజావాణి కార్యక్రమం, బుధవారానికి వాయిదా ఉన్నదని. ప్రజావాణి దరఖాస్తులు ఈ మార్పును గమనించి, బుధవారం నాడు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ కోరారు

వృద్ధులకు ఆయుష్ శాఖ వైద్య శిబిరం

ఆయుష్ శాఖ
GERIATRIC CAMP / వృద్ధాప్య వైద్య శిబిరం

మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఆయుష్ శాఖ డిస్ట్రిక్ట్ పోగ్రాం మేనేజర్. డాక్టర్ లీ చంద్ర ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య శిభిరంలో. మధుమేహం రక్తపోటు, మోకాళ్ళ నొప్పులు,కిళ్ల నొప్పులు నడుము నొప్పులు, అజీర్తి,కడుపులో మంట మలభద్ధకం,దగ్గు దమ్ము, స్త్రీలకు సంబందించిన వ్యాధులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. అనంతరం డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్. డాక్టర్ లీ చంద్ర మాట్లాడుతూ. వృద్ధాప్యంలో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు. ఆయుష్ వైద్య విధానాల ద్వారా. సులువైన వైద్య విధానం అందించడం దీని ప్రత్యేకత. జిరియాట్రిక్స్ క్యాంపు వృద్ధులకు ప్రత్యేక ఆరోగ్య సంరక్షణను అందించడంపై దృష్టి సారించిందని వృద్ధులలో వ్యాధిని గుర్తించడం నివారించడం చికిత్స చేసి తద్వారా ఆరోగ్యాన్ని అందించడం దీని లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సారంగపాణి, ఫార్మసిస్ట్ సుమలత వైద్య సిబ్బంది, జిపి సెక్రటరీ నరేష్, సిబ్బంది వృద్ధులు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

కరకగూడెం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. నేటిధాత్రి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు తెలిపారు మూడు రోజులపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరియు పినపాక నియోజకవర్గం లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందని తెలిపారు ఈ వర్షాలకు ,వాగులు ,వంకలు, గోదావరి, వరద వచ్చే అవకాశం ఉందని ప్రజలు గమనించి రాకపోకలు సాగించవద్దని సూచించారు ముఖ్యంగా చేపల వేటకు వెళ్ళవద్దని అత్యవసరమైతే తప్ప బయటకు రావాలి కానీ అనవసరంగా బయటకు తిరగవద్దని తెలిపారు వర్షాలకు గ్రామాలలో వరదలు సంభవిస్తే సంబంధిత అధికారులు ఆ గ్రామ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించారు

నేటిధాత్రి
వరంగల్
హన్మకొండ

ఘనంగా కాళోజి నారాయణ రావు జయంతి

పరకాల, నేటిధాత్రి:

హన్మకొండ జిల్లా పరకాల మండల పరిధి లోని మల్లక్కపేట గ్రామంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమకారుడు మరియు ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని గ్రామపంచాయతీలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీమతి బండారి సుమలత. ఈ కార్యక్రమంలో కారోభర్ ఆనందరావు మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వరంగల్లో వంట బిల్లులు రాక తంటాలు

- ▶▶వరంగల్ వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం బిల్లులు రాక ఇబ్బందులు
- ▶▶నెలల తరబడి బిల్లులు విడుదల చేయని ప్రభుత్వం, నిర్వాహకులు అప్పులు చేసి వెళ్లతీస్తున్న పరిస్థితి.
- ▶▶బిల్లులు రాక పరేషాన్..!, ప్రశ్నార్థకంగా మారుతున్న మధ్యాహ్న భోజన పథకం?
- ▶▶నెలల తరబడిగా మధ్యాహ్న భోజనం బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి
- ▶▶బిల్లులను చెల్లించని పక్షంలో, నిర్వాహకులు ధర్నా చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది?



వరంగల్, నేటిధాత్రి:

వరంగల్ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న నిర్వాహకులు. గత ఆరు, ఏడు నెలలుగా బిల్లులు రాక, నిర్వాహకులు అప్పులు చేసి వెళ్లతీస్తున్న పరిస్థితి నెలకొంది అని వారి ఆవేదనను వ్యక్తంచేశారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన బకాయిలు సుమారు 3కోట్ల పైనే బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లు సమాచారం. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సంబంధించిన బిల్లులు నెలల తరబడిగా పెండింగ్‌లో ఉన్నాయి, ఫలితంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ప్రశ్నార్థకంగా మారుతున్నది అనే చెప్పొచ్చు. నెలల తరబడి బిల్లులు విడుదల చేయని ప్రభుత్వం ఒకవైపు. మరోవైపు పెరిగిన కూరగాయలు, గుడ్ల ధరలతో అవస్థలు పడుతూ, నిర్వహణ భారంతో ఇబ్బందులు పడుతున్న ఏజెన్సీలు. కొందరు అయితే బంగారం తాకట్టు పెట్టి మరి వండి పెడుతున్నామంటున్న కార్మికులు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించాలని లేనిపక్షంలో, కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసే ఆలోచనలో ఏజెన్సీల నిర్వాహకులు ఉన్నట్లు తెలుస్తోంది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు సంబంధించిన బిల్లులు నెలల తరబడిగా పెండింగ్‌లో ఉన్నాయి. ఫలితంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ప్రశ్నార్థకంగా మారుతున్నది. పెరిగిన నిత్యావసరాలు, కూరగాయల ధరలకు తోడు, పేరుకుపోయిన బకాయిలతో పథకం నిర్వహణ ఏజెన్సీలకు ఆర్థికంగా భారంగా మారింది అనే చెప్పొచ్చు. వరంగల్ జిల్లాలో పెండింగ్ బకాయిలు రూ.3కోట్ల వరకు నిర్వాహకులకు రావాల్సి ఉన్నది అని సమాచారం. అప్పులు తెచ్చి విద్యార్థులకు వండి పెడుతున్నామని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులను చెల్లించని పక్షంలో ధర్నా చేసే ఆలోచన చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

నెలల తరబడిగా మధ్యాహ్న భోజనం బిల్లులు పెండింగ్‌లో ఉండడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కొక్క పాఠశాలలో నిర్వాహకులకు రూ.2లక్షల నుంచి 3లక్షల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉన్నది. రూ.3 వడ్డీకి అప్పు తెచ్చి వండి పెడుతున్నాం. కొంతమంది బంగారం తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చుకుంటున్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించి ఇప్పటికైనా వరంగల్ జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం బిల్లులు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

10 నుంచి 17 వరకు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

♦ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, నేటిధాత్రి:

మతోన్మాద అవినీతి అవకాశవాద దోపిడి విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దిక్సూచి లాంటిదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని నింపేందుకు సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు గ్రామ గ్రామాన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ప్రాంతాన్ని తమ కబంధహస్తాల్లో బంధించిన నైజాం రజాకార్లకు పటేల్ పట్వారి వ్యవస్థకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కావాలని కుల మతాలకతీతంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పోరాడి నైజాంను తరిమికొట్టి చరిత్ర అని పేర్కొన్నారు. మతోన్మాద బిజెపి పాలకులు చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమానికి మతం రంగు పులుముతూ చరిత్రను వక్రీకరిస్తూ ప్రజల్లో విషం చిమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం పాలకుల ప్రజా వ్యతిరేక మతోన్మాద అవినీతి అవకాశవాద రాజకీయాల పట్ల ప్రజలను చైతన్య పరుస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను తెలియజేస్తూ భవిష్యత్తు ఉద్యమాలకు స్ఫూర్తిని నింపుతూ గ్రామాల్లో పట్టణాల్లో ప్రదర్శనలు కార్యక్రమాలు చేయాలని సెప్టెంబర్ 10న హైదరాబాద్ ఓంకార్ భవన్ హాల్ లో జరిగే ప్రారంభ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ,నాగెల్లి కొంరయ్య, కన్నం వెంకన్న, కనకం సంధ్య, జిల్లా కమిటీ సభ్యులు సుంచు జగదీశ్వర్,మహమ్మద్ రాజా సాహెబ్, ఎండి ఇస్మాయిల్, సింగతి మల్లికార్జున్ ,కేశెట్టి సదానందం, జన్ను రమేష్, ఐతమ్ నాగేష్, గాజుల వెంకటయ్య, దామ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పరకాల గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న పరకాల సిఐ,కౌన్సిలర్ పూర్ణ చారి

పరకాల, నేటిధాత్రి: పరకాల పట్టణంలోని సాయి నగర్ కాలనీ వాసులు ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో వినాయక మండపంలో ముఖ్య అతిథులుగా హాజరైన పరకాల సిఐ క్రాంతి కుమార్ మరియు 9 వార్డ్ కౌన్సిలర్ పూర్ణ చారి. కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుడిని దర్శించుకుని కొబ్బరి కాయ కొట్టి అన్నదానంని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పిల్లాపాపలతో కుల భేద విభేదం లేకుండా అన్ని మతాలకతీతంగా పండుగను జరుపుకోవడం జరుగుతుందని అందరూ కలిసికట్టుగా ఉండి ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కటి రమేష్, బిక్షపతి, రామ్ చందర్, వీరయ్య, నరేందర్, శ్రీరాములు, డాక్టర్ నవీన్, పాపిరెడ్డి, రాజేందర్, రమేష్, రాజు, ప్రభాకర్, రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి హనుమకొండ కోర్టులో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

- ▶▶కొలువుదీరిన గణనాధుడు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇరువురు జిల్లా జడ్జీలు మరియు న్యాయవాదులు

పూలమాల వేస్తున్న జడ్జీలు

హనుమకొండ, నేటిధాత్రి:

హనుమకొండ ఉమ్మడి జిల్లా కోర్టులో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా కోర్టు ముందు న్యాయవాదులు గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం అనేక మంది న్యాయవాదులు ఇట్టి కార్యక్రమం లో పాల్గొని విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది ఇక్కడ హోమం చేసి వేల మందికి అన్నదాన కార్యక్రమం కూడా చేపడుతారు. న్యాయవాదులు, కోర్టు స్టాఫ్ మరియు జ్యుడీషియల్ ఆఫీసర్లు మరియు కోర్టుకు వచ్చే అనేక మంది కక్షి దారులు ఇక్కడ చేపట్టే అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలను న్యాయవాదులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి రోజు జరుపుకుంటారు. గణేష్ విగ్రహ ఏర్పాటుతో కోర్టులో పండుగ వాతావరణం నెలకొంది. ఇట్టి వినాయక విగ్రహ ప్రతిష్ఠ పూజ కార్యక్రమంలో హనుమకొండ మరియు వరంగల్ జిల్లా జడ్జీలు రమేష్ బాబు మరియు నిర్మలా గీతాంబ గార్లు మరియు వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.జీవన్ గౌడ్ మరియు హనుమకొండ వైస్ ప్రెసిడెంట్ పోషిని రవీందర్, జనరల్ సెక్రటరీ రమేష్ మరియు వినాయక మండలి కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, సి ఎచ్ రమేష్, నారాయణరావు, వెంకట్, సురేష్,

కృష్ణారావు, వసంతకుమార్ మరియు ఇతర కమిటీ సభ్యులు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు.

కాళోజీ కలం..

సామాన్యుల గళం.. ప్రజలకు బలం

హన్మకొండ, నేటిధాత్రి:



తెలంగాణ భాష బడి పలుకుల భాష కాదు, పలుకుబడుల భాష అని ఎలుగెత్తి చాటిన మహనీయుడు కాళోజీ అని కాకతీయ యూనివర్సిటీ పి హెచ్ .డి విద్యార్థి వేణు అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పించారు. కాళోజీ జంక్షన్ వేదికగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'మన కాళోజీ 'గొడవ' ప్రజల గొడవ. అచ్చమైన తెలంగాణ వాడుక భాషలో కాళోజీ నారాయణరావు చేసిన రచనలు మాటల తూటాలు. నిరంకుశత్వంపై, అరాచక పాలనపై, అసమానతలపై విమర్శనాస్త్రాలు. ప్రతినిత్యం సామాన్యుల సమస్యలనే, హక్కుల పరిరక్షణే, ప్రజా శ్రేయస్సునే తన జీవితంగా భావించిన తెలంగాణ వైతాళికుడు కాళోజీ. ప్రజాకవిగా పేరొందిన కాళోజీ స్వాతంత్ర్య సమరయోధునిగా, తెలంగాణ ఉద్యమకారునిగా అందించిన స్ఫూర్తి, చేసిన సేవలు అనిర్వచనీయం మన కాళన్న గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలనే మహోన్నత ఉద్దేశంతోనే కాళోజీ జయంతిని (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిఒచారు. వైద్య విశ్వవిద్యాలయానికి వారి పేరు పెట్టారు. వరంగల్‌లో సుందరమైన కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మించారు. ధిక్కార స్వరం కాళోజీ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం. కాళోజీ కలం.. సామా న్యుల గళం.. ప్రజలకు బలం.' అని అన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్ ఆర్.కుమారస్వామి, వి.రాజు విద్యార్థులు ప్రదీప్, మరుపట్ల దిలీప్ తదితరులు పాల్గొన్నారు

బల్దియాలో కాళోజీ జయంతి వేడుకలు

▶▶పూలమాల వేసి నివాళులు అర్పించిన అదనపు కమీషనర్

GREATER WARANGAL MUNICIPAL CORPORATION
HANUMAKONDA - WARANGAL DISTRICTS

వరంగల్ తూర్పు, నేటిధాత్రి: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో, సోమవారం నాడు ప్రముఖ కవి పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 110వ జయంతిని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో ఎస్ఈ లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజేష్, పి.ఆర్.ఓ ఆయూబ్ అలీ, ఇన్చార్జి సి.పి రవీంద్ర రాడేకర్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్.ఓ రమేష్, డి.ఎఫ్.ఓ శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, టి.పి.ఆర్.ఓ కోల రాజేష్, కుమార్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, టి.ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐలు

నర్సంపేట, నేటిధాత్రి:

చెన్నారావు పేట్, వంగర పోలీస్ స్టేషన్ల నూతన ఎస్ఐలుగా బాధ్యతలు చేపట్టిన రాకేష్ రెడ్డి, దివ్య సోమవారం వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకం కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. నిజాయితీతో ప్రజలకు సేవలందిస్తూ, పోలీస్ శాఖ కీర్తి, ప్రతిష్ఠలు తీసుకరావాలని పోలీస్ కమిషనర్ ఎస్. ఐ లకు తెలిపారు.

ఆన్లైన్ స్నేహం తస్మాత్ జాగ్రత్త!

- ▶▶హైదరాబాద్ లో మరో ఘటన వెలుగులోకి
- ▶▶తల్లిదండ్రులు మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకోండి
- ▶▶ఆన్లైన్ మోసాలపైన ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్న పోలీసులు
- ▶▶ఆన్లైన్ ఫ్రెండ్షిప్ ద్వారా మోసపోయిన మరో విద్యార్థిని?



ఆన్లైన్ స్నేహం....,
తస్మాత్ జాగ్రత్త!....

వరంగల్, నేటిధాత్రి:

ఆన్లైన్ ద్వారా రోజురోజుకీ పెరుగుతున్న మోసాలను ఎప్పకటికప్పుడు పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తూనే ఉన్నారు. అయినా కానీ కొందరు చదువుకుంటున్న యువతి యువకులు తెలిసి తెలియక ఆన్లైన్ ఫ్రెండ్షిప్ ద్వారా మోసపోతున్నారు. తాజాగా భైంసాకు చెందిన ఓ బాలికను, ఇన్స్టాగ్రామ్ లో పరిచయమైన ఓ యువకుడు, ట్రాప్ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలు మొబైల్ ఫోన్లో ఏం చేస్తున్నారో, ఎవరితో చాట్ చేస్తున్నారో ఓ కన్నేసి ఉంచాలని నెటిజన్లు సూచిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులను ఫాలో అవ్వొద్దని, వారు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని పిల్లలతో చెప్పాలంటున్నారు. ఫ్రెండ్లీగా ఉంటూ పిల్లల సమస్యలను తెలుసుకుంటే బెటర్ అని నిపుణులు పేర్కొంటున్నారు.

అసలేం జరిగింది., హైదరాబాద్ లో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి

ఓయో హోటల్ గదిలో బంధించి విద్యార్థినిపై అత్యాచారం? హైదరాబాద్‌లో మరో దారుణం జరిగింది. ఓ విద్యార్థిని హోటల్ గదిలో నిర్బంధించిన ఇన్స్టాగ్రామ్ ఫ్రెండ్ 20 రోజులపాటు ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న "షీ టీం" పోలీసులు బాధితురాలిని రక్షించారు. పోలీసుల కథనం ప్రకారం.. నిర్మల్ జిల్లాలోని భైంసాకు చెందిన బాధిత విద్యార్థికి ఇన్స్టాగ్రామ్‌లో పరిచయమైన యువకుడు బెదిరించి హైదరాబాద్ పిలిపించుకున్నాడు. అక్కడికెళ్లాక నారాయణ గూడలోని ఓ హోటల్ ఓయో రూముకు తీసుకెళ్లి అందులో నిర్బంధించాడు. 20 రోజుల పాటు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. విషయాన్ని ఆమె తన తల్లిదండ్రుకు ఫోన్ చేసి చెప్పింది. దీంతో కంగారు పడిన వారు వెంటనే హైదరాబాద్ చేరుకుని షీ టీమ్స్‌ను ఆశ్రయించారు. బాధితురాలు వాట్సాప్ ద్వారా తల్లిదండ్రులకు లొకేషన్ షేర్ చేయడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. నారాయణ గూడలోని ఓ హోటల్‌లో బాధిత విద్యార్థిని ఉన్నట్టు గుర్తించి రక్షించారు. నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

సొసైటీలలో లేకున్నా ఇళ్ల స్థలాలు

- అర్హులైన జర్నలిస్టులకు తప్పక న్యాయం జరుగుతుంది
- స్పష్టం చేసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

హైదరబాద్, నేటిధాత్రి:
ప్రభుత్వ నిబంధన మేరకు సొసైటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్లస్థలం అందుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా నియామకమైన కలుకూరి రాములు పదవి బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాములును అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల గోస ముఖ్యమంత్రి చేతుల మీదుగా జవహార్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత పత్రాలతో తీరిందన్నారు.

T.U.W.J
TELANGANA STATE
UNION OF WORKING JOURNAL

ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు అపోహలకు గురికావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. కొందరు జర్నలిస్టులు తాము ఎలాంటి హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేమని తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడికేషన్ లతో సంబంధం లేకుండా, సొసైటీలతో సంబంధం లేకుండా దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గతంలో జర్నలిస్టులకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గోపనపల్లిలలో ఇళ్ల స్థలాలు వచ్చాయన్న, అక్రిడేషన్ల సౌకర్యం వచ్చిందంటే అది కేవలం యూనియన్ చేసిన పోరాటాలె అని, ఇందుకు దేశోద్ధారక భవన్ వేదిక అని గతంలో చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ సంఘాన్ని మరింత పటిష్టం చేయాలన్న దృక్పథంతోనే ఎలక్ట్రానిక్ మీడియా విభాగానికి చెందిన రాములును ఉప ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఏకం చేసి త్వరలోనే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా సదస్సును నిర్వహిస్తామని తెలిపారు.

సంఘంలో మహిళా జర్నలిస్టుల ప్రాధాన్యతను పెంపొందించేందుకు మహిళా విభాగాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పోరాటాలు చేసేది తమ యూనియన్ నేనని ఆయన అన్నారు.

హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, కార్యదర్శి యాదగిరి, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి, హెచ్ యుజె ప్రధాన కార్యదర్శి షౌకత్, యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు,

తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.ఎన్. హరి, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు నాగరాజు గౌడ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భాషా దినోత్సవం శుభాకాంక్షలు నడిగోటి రాము

మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:
నిత్యం పరుల క్షేమానికై పరితపించిన ప్రజాకవి కాళోజీ సాహిత్యం, తెలంగాణ యాసకు, భాషకు, భావుకతకు ప్రతీకగా నిలుస్తుంది పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ జయంతి శుభాకాంక్షలు.. తెలియజేశారు స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక ఉద్యమకారునిగా, కవిగా కాళోజీ చేసిన సేవలు గొప్పవి తెలంగాణ భాషకు, సాహిత్యానికి కాళోజీ చేసిన కృషిని గౌరవిస్తూ, కాళోజీ జయంతిని “తెలంగాణ భాషా దినోత్సవం” గా నిర్వహించుకుంటున్నాము..వారి జయంతి సందర్భంగా అందరికీ తె? ష దినోత్సవ శుభాకాంక్షలు. నడిగోటి రాము మాట్లాడుతూ పుట్టుకనీది చావునీది బతుకంతా దేశానిది’.. అనే కాళోజీ చైతన్య స్ఫూర్తిని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్ర, ప్రగతి నమూనాను దేశవ్యాప్తం చేసేందుకు ముందడుగు వేయాలి.

డిజే మోగితే యజమానులపై కేసు ఎస్సై జయన్న

వనపర్తి, నేటిధాత్రి:
వనపర్తి లో డిజే యజమానులు, డీజే సౌండ్ పెట్టినట్లయితే బైండోవర్ కేసులో బుక్ అవుతాయి అని టౌన్ ఎస్సై జయన్న తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు వనపర్తి పట్టణ పరిధిలో డిజె లకు ఎలాంటి అనుమతి లేదని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి డిజేలు పెట్టినట్లు అయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని డిజె బాక్స్ లను సీజ్ చేసి కోర్ట్ లో అప్పగిస్తామ ని తెలిపారు . వినాయక చవితి విగ్రహం ప్రతిష్టించే ప్రతి ఒక్కరూ,తప్పని సరిగా, పోలీస్ వారి అనుమతి తీసుకోవాలని దరఖాస్తు చేసిన క్యూర్ కోడ్ కాగితాలు మండపం దగ్గర తప్పని సరిగా ఉండాలని కోరారు. పట్టణ పరిధిలోని వినాయక కమిటీ వారు పోలీస్ వారికి సహకరించి, భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు

ఘనంగా సేవాలాల్ సేన 10వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

హనుమకొండ జిల్లా నేటిధాత్రి:
సేవాలాల్ సేన హనుమకొండ జిల్లా మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ ఆధ్వర్యంలో సోమవారం సేవాలాల్ సేన 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా హనుమకొండ జిల్లాలోని వడ్డేపల్లి చర్చి ప్రాంగణంలో సేవాలాల్ సేన జెండా ఆవిష్కరించారు. ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా వడ్డేపల్లి చర్చి నుండి భవాని నగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ సేన హన్మకొండ జిల్లా మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మరియు సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ మరియు జిల్లా నాయకుల సమక్షంలో జండా ఆవిష్కరించారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి సేవాలాల్ సేన గిరిజన జాతి పక్షాన వారి యొక్క ఆచార కట్టుబాట్లు వారివేషధారణ వారి యొక్క సంస్కృతి కట్టుబాట్లను కాపాడుకుంటూ గిరిజన జాతి పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తూ ఎన్నో విజయాలు సాధించారు. మేమెంత మందిమో మాకంత వాటా మా తండాలో మా రాజ్యం ఏకజాత్ ఏక్ వాత్ ఏక్ సాత్ అనే నినాదంతో త%శీ%డాలను గ్రామపంచాయతీ సాధించుకోవడం ఆరు శాతం ఉన్న రిజర్వేషన్ 10% కావాలని మరియు పోడు భూముల పట్టాల విషయంలో

పోడుకై గిరిజన గోడు మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ అనేక విషయాలపై విద్యార్థులకు అండగా ఉండడం జరిగింది. గత తొమ్మిది సంవత్సరాల నుండి అలుపెరుగనిపోరాటం చేస్తూ ఇంకా అనేక విజయాలు సాధించడం జరిగింది. రానున్న రోజుల్లో మిగతా డిమాండ్ల మీద పోరాటం చేయడానికి సేవాలాల్ సేన హనుమకొండ జిల్లా మరియు వరంగల్ జిల్లా పక్షాన పోరాటం చేయడానికి సేవాలాల్ సేన టీం ముందు ఉంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు మరియు సేవాలాల్ మహిళా సేన నాయకులు, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్యా రామకృష్ణ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్లావత్ మోహన్ నాయక్, మురావత్ అంజి నాయక్ ,సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు సుమన్ నాయక్, సేవాలాల్ యువసేన నాయకులు మూడవత్ నవీన్ నాయక్,సేవాలాల్ మహిళా సేన జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఝాన్సీ, జిల్లా ఉపాధ్యక్షురాలు కునుసోతు శ్రీలేఖ,రాజేశ్వరి, సరిత, సునీత ,సేవాలాల్ సేన జిల్లా నాయకులు రాజు నాయక్, రవి నాయక్, రాజ్ కుమార్ నాయక్ ,తిరుపతి నాయక్ మరియు వివిధ సంఘ నాయకులు లోక్ వినోద్ నాయక్, శ్రీనివాస్ నాయక్ ,బద్రు నాయక్, భోజ్యా నాయక్, గుగులోతు రాజు నాయక్, యాకుబ్ నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మురళి నాయక్ పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

మెడికల్ కళాశాలలో కాంట్రాక్ట్ బోధకుల భర్తీకి నోటిఫికేషన్

- ప్రకటన విడుదల చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్

నర్సంపేట, నేటిధాత్రి:
నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో భోధన కోసం కాంట్రాక్ట్ పద్ధతిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ ప్రకటన విడుదల చేశారు. ఇందుకు గాను ఈ నెల 11 నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సి పల్ డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడు తూ కాంట్రాక్ట్ ప్రాతిపదిక మీద ఉద్యోగాల కోసం నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో పూర్తిగా కాంట్రాక్టు పై ప్రొఫెసర్లు (08),అసోసియేట్ ప్రొఫెసర్లు (06), అసిస్టెంట్ ప్రొఫెసర్లు(30), సీనియర్ రెసిడెంట్లు (18),ట్యూటర్లు (03) మొత్తం పోస్టుల భర్తీకి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తులను అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు,పత్రాలు అలాగే ఒక (1) సెట్ జిరాక్స్ కాపీ, రెండు (2) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ సమర్పించాలని తెలిపారు. ప్రొఫెసర్లకు నెలకు ఏకీకృత వేతనాలు రూ. 1లక్షా 90 వేలు, అసోసియేట్ ప్రొఫెసర్లకు రూ. 1లక్షా50 వేలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు రూ. 1లక్షా25 వేలు, సీనియర్ రెసిడెంట్లకు రూ.92,575, ట్యూటర్ కు రూ. 55 వేలు పైన పేర్కొన్న ప్రత్యేక/ శాఖ పోస్ట్ ల జాబితా కళాశాల వెబ్ సైట్లో ప్రదర్శించబడినది అని పేర్కొన్నారు. వెబ్ సైట్ నుండి దరఖాస్తు ఫామ్ లను డౌన్ లోడ్ చేసి,దాన్ని పూరించి ప్రిన్సిపాల్ కార్యాలయములో వ్యక్తిగతంగా సమర్పించాలని సూచించారు.ఇమెయిల్, పోస్ట్ ద్వారా దరఖాస్తులు అంగీకరించబడవని తెలిపారు.ఈ దరఖాస్తులను ఈ నెల 11 నుండి 13 వరకు నర్సంపేట మెడికల్ కళాశాలలో గల ప్రిన్సిపాల్ కార్యాలయంలో ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు స్వీకరించబడునని ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం దయచేసి https://www. gmcnarsampet.com చూడగలరని తెలిపారు.

వీధి కుక్కల స్వైర విహారం..పట్టించుకోని అధికారులు

ఓదెల(పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:
ఓదెల మండలం పోత్కపల్లి గ్రామ పంచాయితీ పరిది లో వీధి కుక్కలు గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్రవాహనదారులను వెంబడించి పరుగుపెట్టిస్తున్నాయి.వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపుగుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్ళే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. కుక్కల బారిన పడి గాయపడిన సంఘటన జరుగుతూనే ఉంది. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తరువాత పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఐసీఐసీఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి కోసం చెట్ల పంపిణీ

ICICI Foundation
Rural Livelihoo

హన్వాడ : నేటిధాత్రి:
మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం నాయనోనిపల్లి గ్రామ రైతులకు ఐసిఐసిఐ ఫౌండేషన్ వారు గ్రామీణ అభివృద్ధి జీవనోపాధిలో భాగంగా రైతు సోదరులు ఆర్థికంగా ఎదగడానికి దాదాపు పది రకాల పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న హన్వాడ ఎం. ఆర్.ఓ కృష్ణ నాయక్ గారు మాట్లాడుతూ నాయనోనిపల్లి గ్రామ రైతులు వ్యవసాయంలో అభివృద్ధి చెందడానికి ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రతినిధులు ఎల్లవేళలా అండగా ఉంటూ మెలుకువలు తెలియజేస్తూ రైతులు ఎదగడంలో దోహదపడుతున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ ప్రతినిధులు రవి కుమార్ , రాజు, కృష్ణ, కిష్టయ్య గ్రామ రైతులు మరియు మహిళ సంఘాల వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

మోడెం ప్రవీణ్ పై కేసు నమోదు

వరంగల్ తూర్పు, నేటిధాత్రి:
వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు మోడెం ప్రవీణ్ పై కేసు నమోదు చేశారు మిల్స్ కాలనీ పోలీసులు. వివరాల్లోకి వెళితే కూడా మాజీ డైరెక్టర్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ ప్రధాన అనుచరుడు మోడం ప్రవీణ్ వరంగల్ తూర్పులో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో జవాన్ గా ఉద్యోగం ఇప్పిస్తానని రాంబాబు అనే వ్యక్తి దగ్గర ఐదు లక్షలు తీసుకున్నట్లు బాధితుడు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. అటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇటు ఉద్యోగం రాకపోయేసరికి మోస పోయానని గ్రహించిన బాధితుడు రాంబాబు, ప్రవీణ్ ను నా డబ్బులు నాకు ఇవ్వు అని అడిగినందుకు, ప్రవీణ్ చంపుతానని బెదిరింపులకు గురి చేశారని బాధితుడి పిర్యాదు. బాధితుడి ఫిర్యాదు మేరకు 318(4) 115(2), 296, 351(2) భారత న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన మిల్స్ కాలనీ పోలీసులు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని నాన్ చెరువు తండా గ్రామపంచాయతీకి చెందిన జటావత్ జుమాని(60) అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు అభిమాన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్, జగన్ నాయక్, ఈశ్వర్ నాయక్, శంకర్ నాయక్, సక్రియా నాయక్, రోడ్డ రమేష్, లక్ష్మణ్ నాయక్ తాండవాసులు పాల్గొన్నారు.

కాళోజి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలి

- జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్
- ప్రజాకవి కాళోజి నారాయణరావు కు ప్రజా సంఘాల ఘన నివాళి

వర్ధన్నపేట,(వరంగల్ జిల్లా),నేటిధాత్రి: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు 110వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకై ప్రజా గొంతుకై ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించి తెలంగాణ స్వరాష్ట్రం కోసం తన రచనలతో నవలలతో సమాజాన్ని చైతన్య పరుస్తూ పూర్తి దాయకంగా తెలంగాణ ఉద్యమాన్ని ముందు నడిపించిన మహాకవి కాళోజి నారాయణరావు ఆశయాలను తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మా నంలో భాగం పంచుకొని కాళోజి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపో వాలని అన్నారు కాళోజి నారాయణరావు సూచిం చిన మార్గ లక్షణాలను అవలంబిం చాలని అన్నారు కాళోజి చెప్పిన మాటలను స్మరిం చుకొని ఆయన ఆశాలను కొనసాగించే దిశగా ప్రభుత్వం ప్రయాణిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కంచర్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిమిరెడ్డి రామచందర్ రెడ్డి, ప్రజా సంఘ నాయకులు మామిండ్ల చెన్నయ్య, పెద జన భూసాధన కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరిపట్ల అంజయ్య, బరిగల డానియల్, అబిడి సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఆర్ఎంపి, పీఎంపీలపై దాడులు ఆపివేయాలి

- అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీగా శాంతియుత ర్యాలీ.
- ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేత.

నర్సంపేట, నేటిధాత్రి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి,పీఎంపీలపై వైద్య ఆరోగ్య శాఖ,మెడికల్ కౌన్సిల్ దాడులు ఆపివేయాలని గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు,నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు స్వామినాథ్ కోరారు.ఇటీవల కొంత నెలలుగా ఆర్ఎంపి,పీఎంపీలపై అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేశారు.అందుకు నిరసనగా నర్సంపేట డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల ఆర్ఎంపి,పీఎంపీలు నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రథమ చికిత్సా చేస్తూ ఆపదలో ఆదుకుంటున్న ఆర్ఎంపి,పీఎంపీలపై ప్రభుత్వ అధికారులు దాడులు చేయడం సమంజసం అని ప్రశ్నించారు.గత ఉమ్మడి రాష్ట్రంలో నర్సంపేట సివిల్ ఆసుపత్రిలో తెలంగాణ పరిది జిల్లాల ఆర్ఎంపి,పీఎంపీలకు శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.దాడులకు నిరసనగా ఈ నెల 9 నుండి 12 వరకు గ్రామీణ వైద్య సేవలు నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షుడు రమేష్,మండల అధ్యక్షుడు హనుమంత్,నల్లబెల్లి మండల అధ్యక్షుడు చక్రపాణి,చెన్నారావుపేట మండల అధ్యక్షులు నార్లపురి ఐలయ్య,ఖానాపురం మండల అధ్యక్షులు శంకరయ్య,రమేష్,నెక్కొండ మండల అధ్యక్షులు కుమారస్వామి ,దుగ్గొండి మండల అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్,జిల్లా వైస్ ప్రిడిడెంట్లు పెండ్యాల మదు, సదానందం, నరేష్ ,జీవన్, సుధాకర్, దామోదర్, రఘుపతి, స్వామిగౌడ్, రహీమోద్దీన్,సాంబశివుడు,అనిల్,పాషా, సి రారుద్దిన్,శ్రీను,కిరణ్,శ్రీదర్ పలువురు డివిజన్ పరిధి గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

ప్రేమికుడు మళ్లీ వస్తున్నాడు.. 13న రీ-రిలీజ్

సరిగ్గా ముప్పై ఏళ్ల క్రితం విడుదలైన శంకర్ 'ప్రేమికుడు' తెలుగునాట ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఆ సినిమాకూ, అందులోని ఏ.ఆర్.రెహమాన్ పాటలకూ ఇప్పటికీ అభిమానులున్నారు. ప్రభుదేవ డాన్సులు, నగ్మ అందచందాలు ఈ సినిమాను మరోస్థాయిలో నిలబెట్టాయి.నిర్మాత కేటీ కుంజుమన్ భారీ వ్యయంతో నిర్మించిన ఈ చిత్రం ఇప్పుడు రీ-రిలీజ్ కానుంది. రమణ, మురళీధర్ కలిసి ఈ చిత్రాన్ని ఈనెల 13న థియేటర్లలో విడుదల చేస్తున్నారు. ఎస్పీబాలసుబ్రహ్మణ్యం, గిరీశ్‌కర్నాడ్, రఘువరన్, వడివేలు ఇందులో కీలక పాత్రలు పోషించిన విషయం తెలిసిందే.

ఆ ఇద్దరిలో గేమ్‌చేంజర్ ఎవరు?

రామ్‌చరణ్ 'గేమ్‌చేంజర్' అప్‌డేట్ కోసం అభిమానులతోపాటు ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డిసెంబర్‌లో విడుదల చేయనున్నట్టు గతంలో నిర్మాత దిల్‌రాజు ప్రకటించారు. ఈ సినిమాకు సంబంధించిన రామ్‌చరణ్ వర్క్ డబ్బింగ్ మినహా పూర్తయింది. త్వరలోనే తన పాత్రకు రామ్‌చరణ్ డబ్బింగ్ చెప్పనున్నారు. ఇందులో ఆయన తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. అందులో ఓ పాత్ర పేరు అప్పన్న కాగా, మరో పాత్ర పేరు రామ్‌నందన్ ఐఏఎస్ అని తెలుస్తున్నది. రెండు పాత్రలూ పవర్‌ఫుల్‌గా ఉంటాయని సమాచారం. కొన్నిరోజుల క్రితం ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని తొలిపాటను విడుదల చేశారు. 'జరగండి జరగండి జరగండీ..' అంటూ సాగే ఈ పాట ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఈ సెప్టెంబర్లో సెకండ్ సింగిల్ విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఓ పోస్టర్ ద్వారా ప్రకటించారు. ఈ సినిమా గురించి సంగీత దర్శకుడు తమన్ ఇస్తున్న అప్‌డేట్లు కూడా సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. అంజలి, కైరా అద్వానీ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సునీల్, సముద్రఖని తదిత రులు ఇతర పాత్రధారులు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందుతున్నది.



ఊహించని కథాంశంతో కుబేర

ధనుష్ కథానాయకుడిగా, నాగార్జున ప్రత్యేక పాత్రలో రూపొందుతోన్న మోస్ట్ వెయిటెడ్ పాన్‌ఇండియా మూవీ 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణంలో ఉంది. వినాయకచవితి పర్వదినం సందర్భంగా ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ధనుష్, నాగార్జున పోషించిన పాత్రల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఈ పోస్టర్ ఆవిష్కరించింది. ధనుష్ మ్యాసీ హెయిర్‌తో, గుబురు గడ్డంతో కనిపించగా, నాగార్జున మోడ్రెన్ లుక్‌లో ట్కస్టైలిష్‌గా దర్శ నమిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జిమ్ సర్భ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్రీవేంకటేశ్వర సినిమా స్ ఎల్‌ఎల్‌పీ, అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లిమిటెడ్ పతాకాలపై ఈ చిత్రం రూపొందుతున్నది.

అంచనాల్ని నిజం చేసింది

'నివేదా తన నటనతో ఆశ్చర్యపరిచింది. తన భుజాలపై సినిమాను మోసింది. తనతో పనిచేయడం హానర్‌గా భావిస్తున్నా. అలాగే హీరో విశ్వదేవ్ మా సంస్థ నిర్మించిన 'పిట్టగోడ' ద్వారానే పరిచయం అయ్యాడు. '35'లో తన నటనతో సర్‌ప్రైజ్ చేశాడు. చాలాకాలం తర్వాత థియేటర్లలో ఫ్యామిలీ ఆడియన్స్‌ని చూశాను. దర్శకుడు నందు వల్లనే ఇది సాధ్యమైంది. తనలోని స్వచ్ఛత సినిమాలో కనిపించింది. ఇలాంటి మంచి కథల్ని ఎప్పుడూ మీ ముందుకు తెస్తూనే ఉంటాం' అని రానా అన్నారు. సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లిలతో కలిసి ఆయన నిర్మించిన చిత్రం '35-చిన్నకథ కాదు'. నివేద థామస్, విశ్వదేవ్, ప్రియదర్శి ప్రధాన పాత్రధారులుగా నందకిశోర్ ఈమని దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇటీవల విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతున్నది. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన థ్యాంక్స్‌మీట్‌లో రానా మాట్లాడారు. 35 ఆడుతున్న థియేటర్లన్నీ ఫ్యామిలీ ఆడియన్స్‌తో కళకళలాడుతున్నాయని నివేద థామస్ ఆనందం వెలిబుచ్చారు. ఈ సినిమా ప్రయాణం ఇప్పుడే మొదలైందనీ, ప్రేక్షకుల సపోర్ట్ కావాలని దర్శకుడు అన్నారు. ఇంకా నిర్మాతలు, హీరో విశ్వదేవ్ కూడా మాట్లాడారు.

ఒకే ఫ్రేమ్‌లో సందీప్ రెడ్డి వంగా, జూనియర్ ఎన్టీఆర్

అర్జున్ రెడ్డి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు సందీప్ రెడ్డి వంగా తొలి సినిమాతోనే నెట్టింట హాట్ టాపిక్‌గా మారాడు. ఇక రణ్‌బీర్‌కపూర్‌తో తెరకెక్కించిన యానిమల్ వసూళ్ల వర్షం కురిపించింది. ఈ క్రేజీ డైరెక్టర్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి ఉన్న ఫొటో ఒకటి ఇప్పుడు నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. తారక్ నటించిన దేవర ట్రైలర్‌ను సెప్టెంబర్ 10న గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా, తారక్ చర్చించుకుంటున్న స్టిల్ చూసిన మూవీ లవర్స్.. ఏంటీ ఈ ఇద్దరు సినిమాకు ఏమైనా ప్లాన్ చేస్తున్నారా..? అంటూ మాట్లాడుకుంటున్నారు. అయితే ఈ క్రేజీ సెలబ్రిటీల కలుసుకోవడం వెనుక సీక్రెట్ ఏమీ లేదని. . ఇద్దరిదీ కేవలం సరదా డిస్కషన్ మాత్రమేనని ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే అభిమానులు మాత్రం అర్జున రెడ్డి దర్శకుడు తారక్ కోసం సెన్సేషనల్ స్టోరీ రాయాలని భావిస్తుండగా.. మరి రానున్న రోజుల్లో ఈ ఇద్దరి కాంబోలో సినిమా ఏమైనా వస్తుందేమో చూడాలి. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న దేవర రెండు పార్టులుగా రాబోతుండగా.. పార్టు 1 సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సైఫ్ అలీఖాన్, ప్రకాశ్ రాజ్, షైన్ టామ్ చాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

విఫల ప్రేమకథ..

బ్రేకప్ నిజంగా చాలా బాధాకరం

ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన విఫల ప్రేమకథల గురించి గుర్తుచేసుకుంది మిల్కీబ్యూటీ తమన్నా. ఆమె హృదయం ఇప్పటికి రెండు సార్లు ముక్కలైందట. ఈ విషయంపై తమన్నా మాట్లాడుతూ 'బ్రేకప్ నిజంగా చాలా బాధాకరం. అది అనుభవించిన వారికే తెలుస్తుంది. నా జీవితంలో రెండుసార్లు బ్రేకప్‌ని ఎదుర్కొన్నాను. టీనేజ్‌లో ఉన్నప్పుడే తొలి హార్ట్‌బ్రేక్ ఎదురైంది. జీవితంలో ఏదోఒకటి సాధించాలనేది నా అభిమతం. ఓ వ్యక్తికోసం లక్ష్యాన్ని వదులుకోవడం నచ్చలేదు. ఆ కారణంలో ఓ బంధం తెగిపోయింది. అది జరిగిన కొన్నేళ్ల తర్వాత ఓ వ్యక్తిని ఇష్టపడ్డా. అతనితో కొంతకాలం రిలేషన్లో ఉన్నా. అతను మాట్లాడితే అబద్ధాలే. అనవసరంగా అబద్ధాలాడేవాళ్లంటే నాకు అసహ్యం. తను నాకు సెట్ కాదని మనసు చెప్పింది. దాంతో అతడ్ని కట్ చేయక తప్పలేదు.' అని గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంది.

పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన బాలీవుడ్ అగ్రనటి

బాలీవుడ్ అగ్రనటి దీపికా పదుకొణె తల్లి అయ్యారు. ముంబైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆదివారం ఉదయం ఆమె పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. తల్లీ, బిడ్డా క్షేమంగా ఉన్నారని ఆసుపత్రి వర్గాలు తెలియజేశాయి. ఇరువురి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ శుభఘడియకోసం ఇంతకాలం ఎదురు చూశామని ఇరువురి కుటుంబ సభ్యులు సంతోషం వెలిబుచ్చారు. ఇదిలావుంటే.. సంజయ్‌లీలా బన్సాలీ 'రామ్‌లీలా' చిత్రంలో తొలిసారి దీపిక, రణ్‌వీర్ కలిసి నటించారు. ఈ షూటింగ్ సమయంలోనే వీరి మధ్య ప్రేమ చిగురించింది. 2018లో ఈ జంట పెళ్లితో ఒకటైంది. ఇప్పుడు అమ్మానాన్నలయ్యారు. ఈ పరిణామంతో దీపిక, రణ్‌వీర్ దంపతులను నెటిజన్లు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

ఆరోగ్య ధాత్రి

మంగళవారం

దాల్చిన చెక్కతో మధుమేహులకు మేలు

సంప్రదాయ ఔషదంగా, వంట దినుసుల్లోనూ విరివిగా వాడే దాల్చిన చెక్క సుగంధ ద్రవ్యాల్లో ముందువరసలో ఉంటుంది. ప్రత్యేకమైన ఫ్లేవర్‌తో వంటకాలకు ఇది రుచిని పెంచుతుంది. దశాబ్దాలుగా ఔషధాల్లో, వంటల్లో దాల్చిన చెక్కను వాడుతున్నారు. ఇక ఇన్సులిన్ సెన్సిటివిటీలను మెరుగుపరచడంతో పాటు బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గించడంలో దాల్చిన చెక్క ప్రభావవంతంగా పనిచేస్తుంది.

ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రించడం యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ప్రభావాలను కల్పించే క్రమంలో దాల్చిన చెక్క మధుమేహులకు ఉపకరిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.దాల్చిన చెక్కలో ఉండే సినామైడిహైడ్, పాలిపెనాల్స్ వంటి పదార్థాలు ఇన్సులిన్ పనితీరును పెంచి, కార్బోహైడ్రేట్ బ్రేక్‌డౌన్‌ను మందగించేలా చేస్తాయి. కణాలు దెబ్బతినకుండా ఇవి కాపాడతాయి. మన ఆహారంలో దాల్చిన చెక్కను భాగం చేసుకుంటే మధుమేహం అదుపులో ఉండటంతో పాటు మధుమేహంతో వాటిల్లే కాంప్లికేషన్స్‌ను నిరోధించవచ్చని నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్కను నిత్యం తీసుకోవడం ద్వారా మధుమేహులకు కలిగే ప్రయోజనాలు పరిశీలిద్దాం..

బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుదల
ఆక్సిడేటివ్ స్ట్రెస్‌కు చెక్
యాంటీ ఇన్‌ఫ్లమేటరీ
కొలెస్ట్రాల్ లెవెల్స్ మెరుగుదల
మెరుగైన జీర్ణక్రియ
బరువు నియంత్రణ
మెదడు ఆరోగ్యం మెరుగుదల

ఆహారంతో ఆక్సిజన్

స్ట్రాబెర్రీ: అత్యధిక స్థాయిలో యాంటిఆక్సిడెంట్లు లభించే పండ్లలో స్ట్రాబెర్రీలు ముందుంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించే వ్యాధికారక బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. వీటిలోని పాలీఫినాల్ సమ్మేళనాలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. స్ట్రాబెర్రీల్లో సమృద్ధిగా దొరికే విటమిన్ సి మూలకాలు.. శరీరంలోని పోషక లోపాలను సవరిస్తాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సినంత శక్తి లభించడంతోపాటు ఆక్సిజన్ స్థాయులూ పెరుగుతాయి.

మామిడి: రుచిలోనే కాదు.. మనిషికి ఆరోగ్యాన్ని ప్రసాదించడంలోనూ మామిడి పండు రారాజే! మామిడి పండ్లలో 'బీటా కెరోటిన్' అనే పదార్థం ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ఎంతో సాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి.. శరీరానికి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. వీటిని తినడం వల్ల శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్ కూడా పెరుగుతాయి.

వర్షాకాలంలో ఈ ఆహారంతో అర్థరైటిస్ సమస్యలకు చెక్

అర్థరైటిస్, ఇన్‌ఫ్లమేషన్‌తో బాధపడేవారిని వర్షాకాలం మరింత వేధిస్తుంది. వాతావరణ మార్పులు, తేమ పెరగడం వంటి కారణాలతో వర్షాకాలంలో అర్థరైటిస్‌తో బాధపడేవారిలో నొప్పి, వాపు వంటి లక్షణాలు తీవ్రమవుతాయి. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఆహారాలు తీసుకోవడం ద్వారా ఈ లక్షణాల నుంచి కొంత ఉపశమనం పొందవచ్చని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు.

వీటిలో పసుపు ముందువరసలో నిలుస్తుంది. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పవర్‌ఫుల్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్థం జాయింట్ పెయిన్‌ను, స్టిఫ్‌నెస్‌ను తగ్గించి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇక అల్లంలో ఉండే జింజరాల్ వంటి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు శరీరంలో ఇన్‌ఫ్లమేటరీ మాలిక్యూల్స్ తయారీని నిరోధించడంతో అర్థరైటిస్ లక్షణాలను తగ్గిస్తుంది.

సల్ఫర్ పదార్థాలు అధికంగా ఉండే వెల్లుల్లిని తీసుకోవడం ద్వారా ఇమ్యూనిటీ బలోపేతమై వర్షాకాలంలో అధికంగా ఉండే ఇన్ఫెక్షన్స్ ముప్పు నుంచి మనల్ని రక్షిస్తుంది. బ్లూ బెర్రీస్, బ్లాక్‌బెర్రీస్ సహా ఆకుకూరలు, ఆలివ్ ఆయిల్‌ను తరచూ తీసుకోవడం ద్వారా ఈ లక్షణాల నుంచి కొంత మేర ఉపశమనం లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. ఇక వర్షాకాలంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఆహార పదార్థాల గురించి తెలుసుకుందాం..

పసుపుజి ,అల్లం,వెల్లుల్లిజి బెర్రీస్‌జి ,ఆకుకూరలు ,ఆలివ్ ఆయిల్ ,నట్స్‌జి ,ఫ్యాటీ ఫిష్ ,గ్రీన్ టీ చియా సీడ్స్

ఇడ్లీల్లో ప్రొటీన్ అధికంగా ఉండాలంటే..!

బ్రేక్‌ఫాస్ట్ అనగానే సౌతిండియన్ క్లాసిక్స్ ఇడ్లీ, దోశలే ముందుగా అందరికీ గుర్తుకొస్తాయి. పోషకాలతో కూడిన ఈ అల్పాహారాలు గంటల కొద్దీ కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. అయితే ఇడ్లీల్లో మన శరీరానికి శక్తిని అందించే ప్రొటీన్లు ఎంతవరకూ ఉంటాయనే వివరాలను ఆహార నిపుణులు క్రిష్ అశోక్ అందించారు. ఇడ్లీల్లో మినప పప్పు ఉండటంతో ప్రొటీన్ అధికంగా ఉంటుందనే అంచనాలు సరైనవి కాదని ఇవి మనం అనుకునే ప్రొటీన్ హీరోలు కావని అశోక్ చెబుతున్నారు.

ఇడ్లీలో ఒకటి నుంచి రెండు గ్రాముల మించి ప్రొటీన్ ఉండదని, ఓ పూరీలో ఉండే ప్రొటీన్‌తో ఇది సమానమని చెప్పారు. ఇడ్లీ పిండిలో తగినంత పప్పు ఉండకపోవడం ప్రధాన కారణమని, ఇడ్లీ పిండిలో మూడొంతులు రైస్, ఓ వంతు మినపప్పు ఉంటుంది. ఇది చాలా తక్కువ పరిమాణమని క్రిష్ అశోక్ చెబుతున్నారు. రెస్టారెంట్స్‌లో పప్పు శాతం ఇంకా తక్కువగా ఉంటుందని అన్నారు. అధిక ధర కారణంగా పప్పులను వారు మరింత తక్కువగా వాడతారని చెప్పారు.

పప్పు కూడా ప్రొటీన్‌కు ముఖ్యమైన వనరు కాదని అన్నారు. ఇక ఇడ్లీలో ప్రొటీన్ అధికంగా ఉండాలంటే ఇడ్లీ పిండిలో రైస్ కంటెంట్‌ను తగ్గించి పప్పును ఎక్కువగా జోడించాలని సూచించారు. ప్రొటీన్ అధికంగా ఉండేందుకు మినపప్పు బదులు సోయాబీన్స్ వాడాలని చెప్పారు. 100 గ్రాముల సోయాబీన్‌లో 36 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. సోయాబీన్‌ను వాడటం ద్వారా ఒక ఇడ్లీలో నాలుగు గ్రాముల ప్రొటీన్ లభిస్తుందని క్రిష్ అశోక్ చెబుతున్నారు.

తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.

అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

అనేక పోషకాలు

తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.

విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.

ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.

జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.

హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.

ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్) మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

కూరల్లో వేసే ఈ ఆకు సువాసనకు మాత్రమే కాదు..
ఆరోగ్యానికి కూడా దివ్యౌషధం..!

హైదరాబాద్‌యనేటిధాత్రి:
సాధారణంగా కూరల్లో సువాసన కోసం కరివేపాకును వేస్తారు. కానీ ఈ కరివేపాకును తినేవాళ్లు చాలా తక్కువగా ఉంటారు. చాలామంది కూరలో కరివేపాకు కనిపించగానే తినకుండా పక్కకు పెడుతారు. ఎక్కువ మంది ఇలా కరివేపాకును తీసిపారేస్తారు కాబట్టే.. ఎవరినైనా లెక్కచేయకపోతే 'నన్ను కూరలో కరివేపాకులా తీసిపారేస్తున్నారు' అంటూ వాపోతారు. కానీ కరివేపాకును పారవేయద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే దానిలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. పలు సమస్యలకు అది దివ్యౌషధంగా పనిచేస్తుంది. మరి కరివేపాకుతో కలిగే ఆ ఆరోగ్య ప్రయోజనాలేమిటో ఒకసారి పరిశీలిద్దాం..

ప్రయోజనాలు..

కరివేపాకుకు జీర్ణశక్తిని పెంచే లక్షణం ఉన్నది. అందుకే ఆహారంలో తరచూ కరివేపాకు వాడటంవల్ల జీవక్రియ మెరుగుపడుతుంది.

కరివేపాకు శరీరానికి అవసరమైన విటమిన్ ఎ, సి లను సరఫరా చేస్తుంది.

రక్తంలో కొలెస్టరాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల కరివేపాకును తరచూ తీసుకుకోవడం ద్వారా బరువు పెరిగే ప్రమాదం నుంచి కూడా బయటపడవచ్చు.

కరివేపాకులో ఉన్న ఔషధ గుణాలు రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడంతో కూడా తోడ్పడుతాయి. కరివేపాకుల్లో ఉండే ఫైబర్ ఇన్సులిన్‌ను ప్రభావితం చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది.

అంతేకాదు కరివేపాకు మలబద్ధకం సమస్యను కూడా తొలగిస్తుంది. కరివేపాకులో మెదడుతోపాటు నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తోడ్పడే పదార్థాలు చాలా ఉంటాయి.

కరివేపాకుతోపాటు దాని నూనె కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీ బయాటిక్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది అనేక ఇన్ఫెక్షన్లను నివారించడంలో తోడ్పడుతుంది.

కరివేపాకు చర్మానికి కూడా మేలు చేస్తుంది. కరివేపాకులను నీటిలో ఉడకబెట్టి ఆ నీటితో స్నానం చేస్తే ఫంగల్ ఇన్ఫెక్షన్ల నుంచి పరిష్కారం లభిస్తుంది.

తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లిలో ఐఐహెచ్‌టీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్సిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టైఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు.గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు అని రేవంత్ రెడ్డి అన్నారు. నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. ‘ మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ‘ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. కేసీఆర్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని వర్చువల్‌గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..

కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్‌లో పాంహౌస్‌లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు.


Government of Telangana
Handlooms and Textiles Department
INSTITUTE OF HAND TECHN Y, HYDER
Union Bank
NETHANNAKU CHEYUTHA SCHEME
Two Ninety Crores, Nine Lakhs, Eighteen Thousand
and One Hundred Eighty Four Only
₹ 290,09,18,184/-
COMMISSIONER OF HANDLOOMS AND TEXTILES
TELANGANA STATE

ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్‌టీకీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు. ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వారు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి తక్షణమే మంజూరు చేశారని చెప్పారు. నాంపల్లి తెలుగు వర్సిటీలో ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేనేతల జీవన విధానంలో మార్పులు రాలేదు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు చెల్లించలేదు. కాంగ్రెస్ వచ్చాక వెంటనే వాటిని విడుదల చేశాం. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు.

స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కర్తల కోసం ఐఐహెచ్‌టీ ప్రారంభించారు. చేనేత రంగంలో ఆవిష్కర్తల ప్రోత్సాహానికి ప్రత్యేక కోర్సులు, శిక్షణ కార్యక్రమాలను ఇక్కడ అందించనున్నారు. అధునాతన పరిశోధన అవకాశాలను ఈ సంస్థ కల్పించనుంది. ఏటా 60 మందికి టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సులు ఇవ్వనున్నారు. రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. చేనేత సమస్యలకు సాంకేతికతే ముఖ్య కారణం. చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతులు కావాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. మన పిల్లలకు మన నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ సమయంలో కేవలం 10 రోజుల్లోనే ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి ఐఐహెచ్‌టీ తరగతులు తెలుగు వర్సిటీలో అందిస్తున్నాం. త్వరలో ఐఐహెచ్‌టీని స్కిల్ వర్సిటీకి తరలింపు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి. చిన్న వయస్సులోనే రేవంత్ సీఎం అయ్యారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని కృషి చేస్తున్నారని అన్నారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య తీసుకోండి

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. అప్పటిలోగా నిర్ణయం తీసుకోకపోతే సుమోటో కేసుగా విచారిస్తామని పేర్కొంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. భారాస, భాజపా నేతలు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ మారిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై వేటు వేయాలని భారాస నేతలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానందగౌడ్ పిటిషన్ వేశారు. దానంపై అనర్హత వేటు వేయాలని భాజపా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. వీటన్నింటిని కలిపి హైకోర్టు విచారించగా.. సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను స్పీకర్ పట్టించుకోవడం లేదంటూ పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. ఇదిలాఉంటే.. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి పై

అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో పాటు.. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో పాటు పలు రాష్ట్రాల్లోని న్యాయస్థానాల తీర్పులను, ఫిరాయింపు చట్టం నిబంధనలను కోర్టు దృష్టి తీసుకెళ్లారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం.. పలు దఫాలుగా వాదనలు విన్నది. అనంతరం తీర్పును సోమవారం ఉదయానికి వాయిదా వేసింది. ఈ కేసులో హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందోనని అంతా ఉత్కంఠగా ఎదురు చూశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది న్యాయస్థానం. స్పీకర్ కార్యాలయం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అన్న ఉత్కంఠ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలుగుతోంది.

హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ హర్షం

హైదరాబాద్,నేటిధాత్రి:

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ హై కోర్టులో ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్ వేసింది. తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా కీలక తీర్పు వెలువరించింది. అయితే తెలంగాణ హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై భారాస సానుకూలంగా స్పందించింది. ఈ తీర్పుతో ఇక ఉప ఎన్నికలు ఖాయమని పేర్కొంది. ఈ సందర్భంగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు.

నాలుగు వారాల తర్వాత దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల ఎమ్మెల్యే పదవులు ఊడటం ఖామన్నారు. పార్టీ మారిన అన్ని నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని, మొదటి నుంచి ఇదే విషయాన్ని చెబుతున్నామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూనే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. న్యాయస్థానాల్లో, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ తప్పకుండా గెలుస్తుందన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర శాసన సభాపతి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని ఆశిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు.

హైడ్రాపై విశ్వాసం పోతోంది

హైడ్రా’ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోంది : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్,నేటిధాత్రి:

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు ‘హైడ్రా’ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కరీంనగర్ క్లాక్ టవర్ వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.గత కొద్దిరోజులుగా హైడ్రా వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు. సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మొదట హైడ్రాకు సపోర్ట్ చేసిన.

పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌజ్ లను కూలిస్తే సమర్ధించిన. కానీ, పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులను, పేదల ఇండ్లను కూలుస్తున్నరు. ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరు సరికాదు. ఎందుకీ హైడ్రామాలు? అక్రమ భవనాలకు, ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో కడుతున్న ఇండ్లకు పర్మిషన్ ఎందుకు ఇచ్చారు? ఇప్పుడెందుకు కూలుస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

పార్టీ మారిన వారికి చెంపపెట్టు

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వ్యాఖ్య

సూర్యాపేట,నేటిధాత్రి:

బీఆర్ఎస్ బి ఫామ్ పై గెలిచి, పార్టీ మారిన ద్రోహులకు చెంప పెట్టులా హైకోర్టు తీర్పు వచ్చింది. ప్రజాస్వామ్యం పై నమ్మకం పెరిగేలా కోర్టు తీర్పు ఉంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాకోర్టులో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. వారిపై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఇక హైడ్రా పేరుతో రేవంత్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నడు. హైదరాబాద్ అంటేనే భయపడేలా చేసిండు. చట్టప్రకారం కాకుండా అడ్డగోలుగా బొల్డోజర్లతో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపు చేస్తూ హైడ్రామా అడుతున్నాడు. రేవంత్ చర్యలు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్నయని మండిపడ్డారు. అసలు చెరువులు ఎన్ని? వాటి హద్దులు ఎన్ని? అని నిర్ణయం జరగాలి. పేదలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు. బడా బడా బాబుల విషయంలో ఒకలా పేదల విషయంలో ఒకలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

వర్షాలతో పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందిస్తా : మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్,నేటిధాత్రి:

రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. వర్షాలతో పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కరీంనగర్ జిల్లా కాటారం మండలం గంగారంలో ఆయన మీడియతో మాట్లాడారు. ప్రతిపక్షాలు రుణమాఫీ పై చేస్తున్న అసత్య ఆరోపణలు నమ్మవద్దన్నారు. సాంకేతిక సమస్యలు, బ్యాంకుల ద్వారా ఇబ్బందులు, ఇతర సమస్యల వల్ల ఇంకా రుణమాఫీ అందని వారికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో త్వరలోనే అందజేస్తామని హామీనిచ్చారు.

అధిక వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు జరిగితే తాము వెంటనే స్పందించి

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేప్, పార్టీ నేతలు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టమన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ పంట నష్టం పై సర్వే చేసి నివేదిక ఇచ్చిన అనంతరం తగిన పరిహారం అందిస్తామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీకి రోజురోజుకు ప్రజల ఆదరణ తగ్గుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమన్నారు. బడుగు, బలహీన వర్గాల నేత మహేష్ గౌడ్ కు పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు.

రేవంత్‌ను సచివాలయంలో ఉంచి తాళమేసే రోజులొస్తాయి

హైదరాబాద్ ,నేటిధాత్రి:

సీఎం రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే టీచర్లకు సరిగా జీతాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్.. గురుకులాల అద్దె భవనాలకు బిల్లులు చెల్లించకపోవడంతో.. గేట్లకు తాళాలు వేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.

రోమ్ నగరం తగలబడి పోతుంటే కోటలో కూర్చొని ఫిడేలు వాయించినట్లుగా తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన ఉందని ఆర్ఎస్పీ విమర్శించారు. ఉదాహరణకు.. సోమవారం ఉదయం వనపర్తి జిల్లాలో గురుకుల డిగ్రీ కళాశాల, పెద్దమందడి పాఠశాలలకు గత తొమ్మిది నెలలుగా అద్దె చెల్లించలేదు. దీంతో బిల్డింగ్ ఓనర్ వందల మంది పిల్లలు లోపల ఉండగానే బయటనుండి తాళం వేసుకొని పోయాడు. కిరాయి చెల్లిస్తేనే ఉపాధ్యాయులను

లోపలికి పోనిస్తాను అంటున్నడంట! మరోవైపు ముఖ్యమంత్రి గారేమో హైడ్రా మత్తులో మునిగితేలుతున్నరు! అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి గారూ.. పేదల ఇళ్లను కూల్చి రాక్షసానందం పొందడం కాదు.. దమ్మంటే ప్రజల్లో తిరిగి వాళ్ల కన్నీళ్లు తుడవండని సూచించారు. లేకపోతే త్వరలోనే ప్రజలు మిమ్మల్ని సచివాలయంలో పెట్టి బయటనుండి తాళమేసే రోజులు వస్తాయని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు

ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్న కాంగ్రెస్

హైదరాబాద్,నేటిధాత్రి:

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. సోమవారం నాడు తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ డబుల్ స్టాండ్ ఏంటి అని ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఒకలా... తెలంగాణలో మరోలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి క్యారెక్టర్ లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సబ్ రీజనల్ పార్టీగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి సొమ్ముతో పది మంది ఎమ్మెల్యేలను రూ.1000 కోట్లు పెట్టి కొన్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఒక్క నెలలో హైదరాబాద్ రోడ్ల మీద ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఉరికిస్తామని పాడి కౌశిక్‌రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ పార్టీకి విజయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ అన్నారు. తెంగాణ అసెంబ్లీ స్పీకర్ స్వతంత్రంగా వ్యవహరించి.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరారు. స్పీకర్ మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని వివేకానంద గౌడ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక విధానం తెలంగాణలో మరో విధానమా అని ప్రశ్నించారు. అనర్హత వేటు విషయంలో కాలయాపన చేస్తే అపహస్యం కాక తప్పదని విమర్శలు చేశారు. మూడు స్థానాలకు ఉప ఎన్నికలు రాబోతున్నాయని స్పష్టం చేశారు. ముగ్గురు ఎమ్మెల్యేలతో మిగతా వారిపై కూడా నిర్ణయం తీసుకుని వేటు వేయాలని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ తెలిపారు.

రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలి : హరీశ్‌రావు

హైదరాబాద్,నేటిధాత్రి:

అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు అన్యాయం జరుగుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని 16వ ఆర్థిక సంఘానికి సూచించినట్లు ఆయన తెలిపారు.

కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ బనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం నేడు ప్రజాభవన్‌లో పలు రాజకీయ పార్టీలు, స్థానిక సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ తరపున హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కేపీ వివేకానంద హాజరయ్యారు. తొలి రోజు 16వ ఆర్థిక సంఘం ముగిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

16వ ఆర్థిక సంఘానికి బీఆర్ఎస్ తరపున పలు ప్రతిపాదనలు చేసినట్లు హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని సూచించాం. బాగున్న రాష్ట్రానికి తక్కువ నిధులు వచ్చేలా ప్రస్తుత విధానం ఉంది. మంచి పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. బాగా పని చేస్తున్న రాష్ట్రాన్ని ప్రోత్సహించే విధానాలు ఉండాలి. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవు. పట్టణీకరణ పెరుగుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు నష్టం జరుగుతోంది. తెలంగాణలో ఎత్తిపోతల పథకాలు మాత్రమే సాధ్యమవుతాయి. ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా నిధులు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

తెలంగాణకు భారీ వర్షసూచన

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణలో రాగల మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతుందని, ఒడిశా పూరీకి తూర్పు ఆగ్నేయ దిశలో 50 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని వాతావరణ కేంద్రం పేర్కొంది. వాయువ్య దిశగా పయనించి.. రాబోయే మూడుగంటల్లో ఒడిశా తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఒడిశా మీదుగా వెళ్తూ అదే తీవ్రతను కొనసాగిస్తూ సోమవారం అర్ధరాత్రి వరకు వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పింది. రాబోయే 24 గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు

జిల్లాల్లో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని వివరించింది.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999